పిల్లల బొమ్మల

# మోతీలాల్ నెహ్రూ



బి. లక్ష్మీ పార్వతి
మాదిరాజు గోవర్ధన రావు

పిల్లల బొమ్మల

# మోతీలాల్ నెహ్రూ



రచన

బి. లక్ష్మీపార్వతి

మాదిరాజు గోవర్ధనరావు

సంపాదకుడు

డాక్టర్ వెలగా వెంకటప్పయ్య పిహెచ్.డి.

ప్రచురణ

స్వాతి పబ్లిషింగ్ హౌస్

28-22-17/4 రెహమాన్ వీధి, అరండల్‌పేట, విజయవాడ 522 002

**పిల్లల బొమ్మల**
**మోతీలాల్ నెహ్రూ**

రచన :
**బి. లక్ష్మీపార్వతి**
**మాదిరాజు గోవర్ధనరావు**

సంపాదకుడు :
**డాక్టర్ వెలగా వెంకటప్పయ్య**

ముఖచిత్రం :
..................

లోపలి బొమ్మలు :
**రావు**

© **స్వాతి బుక్ హౌస్**
విజయవాడ – 520 002
సెల్ 9848082432

టైప్ సెట్టింగ్
**లిల్లీ, తెనాలి**

వెల **రూ.60-00**

ముద్రణ :
**నాగేంద్ర ఎంటర్ ప్రైజస్,**
**విజయవాడ** – 520 002

# విషయ సూచి

| | | |
|---|---|---|
| 1 | పరిచయం | 3 |
| 2 | పండిత కుటుంబం | 4 |
| 3 | బాల్యం - విద్యాభ్యాసం | 5 |
| 4 | ప్రాక్టీసు - వివాహం . . . | 6 |
| 5 | జడ్జీగారిచే అభినందన | 8 |
| 6 | గుర్రపు స్వారీ | 10 |
| 7 | కుల మత బేధాలు లేని స్నేహం | 11 |
| 8 | విదేశీ వస్తు సేకరణ | 12 |
| 9 | తన పిల్లలను తీర్చిదిద్దడం | 13 |
| 10 | కుమారుని ప్రాక్టీసు - వివాహం | 16 |
| 11 | రాజకీయ రంగ ప్రవేశం | 18 |
| 12 | హోం రూల్ ఉద్యమం | 19 |
| 13 | జలియన్ వాలాబాగ్ ఉదంతం | 19 |
| 14 | పత్రిక స్థాపన | 19 |
| 15 | కాంగ్రెస్ అధ్యక్షుడు | 21 |
| 16 | సహాయ నిరాకరణ | 21 |
| 17 | మొదటిసారి జైలు అనుభవం | 24 |
| 18 | విజయవాడ సమావేశం | 25 |
| 19 | ఉప్పు సత్యాగ్రహం | 33 |
| 20 | తుది శ్వాస | 38 |

# పరిచయం



మోతీలాల్ జీ తొలితరం త్యాగమూర్తి.

విద్యావంతుడు తాను ఆర్జించిన సంపదను దేశం కోసం ధారపోశారు.

తన దివ్య సౌధం – ఆనంద భవన్‌ను – పార్టీకి ఇచ్చేశారు.

జీవితాన్ని దేశం కోసం అర్పించారు.

స్వతంత్ర భారతదేశం – కలలుగన్నారు.

కాని వారి జీవిత కాలంలో చూడలేకపోయారు.

మోతీలాల్ ధన్యజీవి.

సదాస్మరణీయుడు.

ఆ మహనీయుని గురించి

కొన్ని విషయాలు తెలుసుకొందాం.

# పండిత కుటుంబం

భారత దేశానికి ఉత్తర దిశన కాశ్మీరు ఉంది. మంచు కురిసే చల్లని, అందమైన ప్రదేశం కాశ్మీరు. కొండలు, లోయలు, సెలయేళ్లు, పచ్చని చేలు, ద్రాక్ష, ఏపిల్ తోటలు, జలజల పారే జలపాతాలకు కాశ్మీరు పెట్టింది పేరు. ప్రపంచంలోని అందమైన పర్యాటక కేంద్రాలలో ఒకటిగా విశ్వవిఖ్యాతి గాంచింది. మోతీలాల్‌గారి పూర్వీకులు కాశ్మీరుకు చెందినవారు. వీరు మహా పండితులేగాక శ్రీమంతులు కూడ. వీరిలో ప్రఖ్యాతి గాంచిన వ్యక్తి 'రాజ్ కౌల్'. రాజ్ కౌల్ పాండిత్యానికి ఆనాటి మొగలాయి వంశపాలకులైన ఫరుక్ సైర్ చక్రవర్తి ఢిల్లీలోని తన కొలువులో నియమించుకున్నారు. 1716 ప్రాంతంలో ఢిల్లీకి చేరిన వీరి కుటుంబ పోషణకు 'జాగీరు' ఇచ్చారు. కాలువ ఒడ్డున గల భవనాన్ని నివాసానికిచ్చారు. 'నహర్' అనగా 'కాలువ' అని అర్థం. కాలువ ఒడ్డున నివసించటం చేత వీరిని 'నెహర్'లని పిలుస్తూ, అది క్రమంగా 'నెహ్రూ'గా మారింది. అది వీరి వంశ నామమైంది. ఇంతకు ముందున్న 'కౌల్' అనే కుటుంబ నామం మరుగున పడింది. ఈ విధంగా మోతీలాల్ వంశీకులు ఢిల్లీలో స్థిరపడ్డారు. కాలం గడిచి మొగలాయి సామ్రాజ్యం పతనమైంది. నెహ్రూ వంశస్థుల జాగీరు కాస్తా హరించుకుపోయింది..

ఇంత గొప్ప 'కాశ్మీరు పండిత' కుటుంబానికి చెందినవారు మోతీలాల్. 1857లో 'సిపాయిల తిరుగుబాటు జరిగింది. దీన్ని తొలి భారత స్వాతంత్ర్య సమరంగా సావర్కర్ అనే చరిత్రకారులు పిలిచారు. ఈ సమరంలో ఢిల్లీ నగరం అల్లకల్లోలమైంది. అశాంతి పెరిగింది. ప్రజలు అనేక బాధలకు గురైనారు. ఆ సందర్భంలో అన్నీ పోగొట్టుకున్న కుటుంబాలవలె వీరి కుటుంబం కూడ 'ఆగ్రా'కు వలస వెళ్ళారు.

# బాల్యం - విద్యాభ్యాసం

## బాల్యం

1861 మే 6వ తేదీన మోతీలాల్ ఆగ్రాలో జన్మించారు. తండ్రి పేరు గంగాధర్ గారు తల్లి పేరు జీవరాణి. తండ్రి 1857కు ముందు ఢిల్లీలో పోలీస్ ఆఫీసర్‌గా చేసేవారు. మోతీలాల్‌కు తన తండ్రి ఒడిలో హాయిగా బాల్యం గడిపే అదృష్టానికి లేకపోయింది. మోతీలాల్ తన తల్లి కడుపులో ఉన్నప్పుడే 1861లో గంగాధర్ మరణించారు. ఆ తరువాత మూడు నెలలకు మోతీలాల్ జన్మించారు. మోతీలాల్‌కు చిన్న అన్నయ్య నందలాల్. నందలాల్ ఇలహాబాద్‌లో లాయర్‌గా పనిచేసేవారు. మోతీలాల్ బాధ్యతలను చిన్నన్న వహించారు.

## విద్యాభ్యాసం

బాల్యంలో మోతీలాల్ విద్యాభ్యాసమంతా కేవలం పర్షియన్, అరబిక్ భాషలలోనే జరిగింది. 12, 13 ఏండ్ల వయసు నుండి మాత్రమే ఆంగ్ల భాషను నేర్చుకొనటం ప్రారంభించారు. ఆ వయసులోనే అతని పర్షియన్ భాషా పాండిత్యానికి పెద్ద తరం వారు అబ్బురపడేవారు.

మెట్రిక్యులేషన్ వరకు కాన్పూర్‌లో చదివారు. తరువాత ఇలహాబాద్‌లోని “మ్యూర్ సెంట్రల్ కాలేజీ”లో బి.ఎ.లో చేరారు. కాలేజిలో చేరినాక ఆయన ఇంగ్లీషు భాష మీద బాగా పట్టు సాధించారు. మోతీలాల్ చాలా అందంగా చూడ ముచ్చటగా ఉండేవారు. అందరికీ ఈయనంటే అభిమానంగా ఉండేది. ఈయన చదువు మీద కంటే ఆటల మీద ఎక్కువ మక్కువ చూపేవారు. పరీక్షల్లో ఫస్టు పేపరు సరిగ్గా రాయలేకపోయారు. అందుకని మిగతా పరీక్షలకు హాజరు కాలేదు. దానితో బి.ఎ. డిగ్రీ పొందలేక పోయారు. తదుపరి పూర్తి చేశారు.

చదువులో ఆ సంవత్సరం వృధా అయిపోయినది. తరువాత మోతీలాల్‌కి ఇప్పుడు ఏమి చేయాలి ? అన్న ఆలోచన కలిగింది.

న్యాయవాద వృత్తి చేయాలనుకున్నారు. 'లా' పరీక్షకు హాజరయ్యారు. మోతీలాల్ చాలా కష్టపడి విశ్రాంతి లేకుండా చదివారు. 1883లో వకీలు పరీక్షకు హాజరయ్యారు. ఆ సంవత్సరం 'టాపర్'లలో ఒకడిగా 'లా' పాస్ అయ్యారు. బంగారు పతకాన్ని సాధించారు.

# ప్రాక్టీసు - వివాహం - విలాసవంతమైన జీవితం

## కాన్పూర్‌లో ప్రాక్టీసు

1883లో కాన్పూరులో తొలిసారిగా ప్రాక్టీసు మొదలుపెట్టారు. ఈయన కాన్పూర్‌లో మొదట పృథ్వీనాథ్ దగ్గర జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేశారు. పృథ్వీనాథ్ మోతీలాల్ కుటుంబ స్నేహితుడు. కాన్పూర్‌లో ఈయన ప్రాక్టీసు బాగా సాగింది. మంచి తెలివిగల లాయర్‌గా పేరు తెచ్చుకున్నారు. ఈయన చేపట్టిన కేసులో ఓటమి అనేది ఎదురవ్వలేదు.

## అలహాబాదులో ప్రాక్టీసు

మూడు సంవత్సరాల తరువాత ఈయన కాన్పూర్ నుండి అలహాబాద్ వచ్చారు. మోతీలాల్ అన్నయ్య నందలాల్ అప్పటికి హైకోర్టులో మంచి పేరున్న లాయరుగా పేరు తెచ్చుకున్నారు. మోతీలాల్ ప్రాక్టీసులో ఇక్కడ కూడా బాగా రాణించారు. చుట్టు ప్రక్కల జిల్లాలలోని చాలా కేసులు గెలిచారు. అతని వృత్తి నిబద్ధత వల్ల, తెలివి తేటల వలన మంచి లాయర్‌గా పేరు తెచ్చుకున్నారు. క్లయింట్స్ ఆయనను వెతుక్కొంటూ వచ్చేవారు. ఎక్కువ మొత్తంలో మోతీలాల్ అడగకుండానే ఫీజులు ఇచ్చేవాళ్ళు.



మోతీలాల్‌జీ, భార్య స్వరూపరాణి, కుమారుడు నెహ్రూ

## జడ్జీగారిచే అభినందన

ఇలా ప్రాక్టీసు కొనసాగుతుండగా రాణీ కిషోర్ అనే ఒక క్లిష్టమైన కేసు తీసుకున్నారు. తోటి లాయర్లు అందరూ ఆ కేసు గెలుపొందలేమని వదిలి వేశారు. ఆమె నెలకు రూ. 25,000 ఫీజు కింద ఇచ్చేది. మోతీలాల్ కష్టపడి 3 సంవత్సరాల తరువాత ఈమె కేసు గెలిపించారు. ఆమె కేసు గెలుపొందినందుకు సంతోష పూర్వకంగా రూ. 1,52,000 కేసు పూర్తి అయినాక మోతీలాల్‌కు ఇచ్చినది. అప్పటి జడ్జీగా నున్న 'సర్ గ్రీన్ ఉడ్ విలయర్స్" మోతీలాల్‌తో, నీవు కాబట్టి ఈ కేసు గెలిపించగలిగావు. ప్రపంచంలో వేరెవ్వరూ చేపట్టినా ఈ కేసు గెలుపొందేదిగాదు" అని అభినందించారు.

## వివాహం

యుక్త వయస్సులో మోతీలాల్ వివాహం జరిగినది. దురదృష్టవశాత్తు వీరి వైవాహిక జీవితం ఎక్కువ కాలం సాగలేదు. తొలి కాన్పు సమయంలో తల్లీ బిడ్డ ఇద్దరూ చనిపోయారు. భార్యా వియోగంతో కొన్ని సంవత్సరాల తరువాత 1882లో మోతీలాల్ మళ్ళీ పెళ్ళి చేసుకున్నారు. రెండవ భార్య పేరు స్వరూపరాణి. ఈమె కాశ్మీర్ వంశం నుండి వచ్చింది. మంచి స్ఫురద్రూపి.

## అన్నయ్య చనిపోవటం - చిన్న వయస్సులోనే పెద్ద బాధ్యతలు

1887లో మోతీలాల్ అన్నయ్య నందలాల్ చనిపోయారు. ఆయనకు 5 మగపిల్లలు, ఇద్దరు ఆడపిల్లలు. అన్నయ్య చనిపోయేనాటికి మోతీలాల్ వయస్సు 26 సంవత్సరాలు. చిన్న వయస్సులోనే అన్నయ్య కుటుంబ బాధ్యత కూడా చేపట్టవలసి వచ్చింది.

## మోతీలాల్ సంతానం

వివాహం అయిన కొలది కాలానికి స్వరూపరాణికి ఒక కుమారుడు జన్మించాడు. అయితే ఆ బిడ్డ కొలది కాలం మాత్రమే జీవించాడు. ఆ తరువాత కొంత

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Motilal+Nehru**

* * *